క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



ప్రత్యేక అలంకారంలో జగన్నాథ్, బలదేవ్, సుభద్ర మూర్తులు

కర్నూలు కల్చరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఇస్కాన్ ప్రవచకులు వైష్ణోకృప చైతన్య ప్రభు అన్నారు. ఆదివారం స్థానిక భగీరథ కాంప్లెక్స్‌లోని జగన్నాథ మందిరంలో భగవద్గీత శిక్షణా తరగతులు, శీల ప్రభు పాద ప్రేమ విందు కార్యక్రమాలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ భగవద్గీత పఠనం ఉత్తమ జీవనానికి ఉపకరిస్తుందన్నారు. అనంతరం జగన్నాథ్, బలదేవ్, సుభద్రలకు మహా రాజ భోగ నివేదన చేసి అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కురువల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లండి



ఆర్ క్రిష్ణయ్యతో మాట్లాడుతున్న కురువ సంఘం నేతలు

కర్నూలు(అర్బన్): జిల్లాలో నాలుగు లక్షల ఓటర్లు ఉన్న కురువ సామాజిక వర్గానికి ప్రస్తుత ఎన్నికల్లో సీట్లు కేటాయించే అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి కోరారు. ఆదివా రం ఆయన హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్యను కలిసి జిల్లాలో కురువల రాజకీయ ప్రాధాన్యతపై వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సమీకరణల్లో భాగంగా కురువలకు ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. సమావేశంలో నందికొట్కూరు మండల అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం



చండీ హోమంలో భక్తులు

కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. నవగ్రహ, లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీ హోమాలు నిర్వహించారు. కార్య సిద్ధి ఆంజనేయస్వామికి ఆకుపూజ, సింధూరార్చన జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంతియాజ్‌కు కర్నూలు రత్న పురస్కారం



కర్నూలు రత్న పురస్కారం అందుకున్న ఇంతియాజ్

కర్నూలు (టౌన్) : కర్నూలు అసెంబ్లీ సమన్వయ కర్త ఇంతియాజ్‌కు కర్నూలు రత్న పురస్కారం లభించింది. జిల్లా మేధావుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మైనార్టీ కార్యాలయంలో మైనార్టీల శ్రేయస్సు దినోత్సవం నిర్వహించారు. మైనార్టీల అభ్యున్నతికి విశేషంగా సేవలు అందించి అత్యున్నత స్థాయికి చేరుకున్న రిటైర్డు ఐఏఎస్ ఇంతియాజ్‌కు కర్నూలు రత్న పురస్కారం అందిస్తున్నట్లు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మన్సూర్ రెహమాన్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, విశ్రాంత కార్యనిర్వాహక ఇంజినీర్ సురేంద్రనాథ్, షబ్బీర్ అహమ్మద్, షరీఫ్ పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు

ఎస్వీసీ కాంప్లెక్స్ : గామి, భీమా, ప్రేమలు, శైతాన్, ఊరి పేరు భైరవకోన, డున్ – 2
వి మెగా ఆనంద్ సినీ కాంప్లెక్ : గామి, భీమా, ఆపరేషన్ వాలెంటైన్, ప్రేమలు, శైతాన్, రికార్డ్ బ్రేక్, బాబు నెం.1 బుల్‌షిట్ గాయ్, రాజుగారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి
వెంకటేష్ సినీ కాంప్లెక్స్ : గామి, భీమా, గుంటూరు కారం
ఐనాక్స్: భీమా, శైతాన్, డున్ – 2
శ్రీరామ: గామి
రాజ్ : భీమా
భరత్ కాంప్లెక్స్ : హనుమాన్
విజయ: గామి

వలంటీర్లు, గృహ సారథుల పాత్ర కీలకం



వలంటీర్లు, గృహ సారథులతో మాజీ ఎమ్మెల్యే, కర్నూలు అసెంబ్లీ సమన్వయ కర్త ఇంతియాజ్



కోల్స్ చర్చిలో మాట్లాడుతున్న ఇంతియాజ్

కర్నూలు (టౌన్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడంలో వలంటీర్లు, గృహ సారథుల పాత్ర కీలకమైనదని, వారి సేవలు వెల కట్టలేనివని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ సమన్వయ కర్త ఇంతియాజ్ అన్నారు. ఆదివారం స్థానిక 12వ వార్డు కార్పొరేటర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వార్డు వలంటీర్లు, గృహ సారథుల సమావేశం నిర్వహించారు. వారందరికీ కర్నూలు అసెంబ్లీ సమన్వయ కర్త ఇంతియాజ్‌ను పరిచయం చేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక సర్టిఫికెట్, సంక్షేమ పథకం, ఇంటి పట్టా రావాలంటే అధికాట్‌లు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకుంటనే పథకాలు అందేవని చెప్పారు. ఇప్పుడు ఆ పరిస్థితిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సమూల మార్పులు చేరడన్నారు. సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, కార్యాలయాల చుట్టూ, నాయకుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. వలంటీర్ కు ఫోన్ చేస్తే చాలన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఆశీర్వాదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రాజ్‌ధర్ ఖాన్ పాల్గొన్నారు.

క్రైస్తవ సమాజం ప్రభుత్వానికి అండగా నిలవాలి

కర్నూలు (టౌన్) : క్రైస్తవులకు మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి క్రైస్తవ సమాజం అండగా నిలవాలని కర్నూలు అసెంబ్లీ సమన్వయ కర్త ఇంతియాజ్ కోరారు. ఆదివారం స్థానిక పాతబస్తాండ్‌లోని కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఇంతియాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు ముఖ్యంగా పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీ వర్గాల అభివృద్ధికి చేస్తున్న కృషి, చిత్తశుద్ధిని చూసి ఆకర్షితుడనయ్యానన్నారు. అందుకే తన ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరానన్నారు. పాస్టర్లకు సముచిత గౌరవం ఈ ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందన్నారు. అందరి సహకారం కావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక మంచి పాలన అధికారిగా పేరు ఉన్న ఇంతియాజ్‌ను అందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యరాజ్, పరుశరామ్, వన్నెష్, రాజశేఖర్, ఏసన్న పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలపై అవగాహన పెంచుకోండి



మాట్లాడుతున్న ఏడీఏ వెంకటేశ్వర్లు

కర్నూలు(అగ్రికల్చర్): వ్యవసాయ చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకొని చట్టాలకు లోబడి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వెంకటేశ్వర్లు ఇన్‌పుట్ డీలర్లకు సూచించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ సెమినార్ హాల్‌లో దేశీ డిప్లొమా కోర్సుపై ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రభుత్వం అనుమతించిన పురుగు మందులను మాత్రమే చట్టాలకు లోబడి విక్రయించాలన్నారు. ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని, బిల్లులో పురుగుమందుల కాలపరిమితి తేదీని కూడా సూచించాలని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత జేడీఏ, దేశీ కోర్సు సమన్వయకర్త జయచంద్ర, ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షణలో రాణించాలి



చిన్నారులకు కలర్‌బెల్టులు, బ్యాగ్‌లు అందజేసిన ట్రస్టు అధ్యక్షురాలు శమంతకమణి

కర్నూలు (టౌన్) : చిన్నారులు తైక్వాండో శిక్షణలో రాణించాలని, క్రీడల వైపు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు శమంతకమణి అన్నారు. ఆదివారం స్థానిక నరసింహారెడ్డి నగర్‌లోని ఫంక్షన్ హాలులో చిన్నారులకు బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన అమె చిన్నారులకు ప్రోత్సాహకంగా బ్యాగులు పంపిణీ చేశారు. అమె మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో సాధన చేస్తే సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తైక్వాండో క్రీడ ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పట్టణాలకు రైళ్లు నడపాలి



మాట్లాడుతున్న కె.ప్రభాకరరెడ్డి

కర్నూలు(సెంట్రల్): రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు కర్నూలు నుంచి రైళ్లను నడపాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చర్చాగోష్టిలో వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం బీఏఎస్ కల్యాణ మండపంలో పీపీఎస్ఎస్ ఆధ్వర్యంలో చర్చాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా చైర్మన్, రైల్వే బోర్డు మెంబర్ విజయ కుమార్‌రెడ్డి, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె.ప్రభాకరరెడ్డి, కర్నూలు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు రామచంద్రరెడ్డి, బ్రహ్మయ్య, ఐలు జిల్లా అధ్యక్షుడు ఎస్.లక్ష్మణ్, న్యాయవాది రాము పాల్గొన్నారు. కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ నుంచి డోన్ వరకు జరుగుతున్న డబ్లింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. రైల్వే వ్యాగన్ వర్కు షాపు నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. కర్నూలు–నంద్యాల, కర్నూలు–మంత్రాలయం నూతన రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలి

కర్నూలు(సెంట్రల్) : నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఏఐవైఎఫ్‌జిల్లా కార్యదర్శి కారుమంచి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మార్చి 15న జిల్లా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ఆ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఏఐవైఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. మోదీ అధికారంలోకి రావడానికి ఏడాదికి 2కోట్ల ఉద్యోగులు ఇస్తామని మోసం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు బీసన్న, శ్రీరాములు, రాజీవ్, చంటి, మునిస్వామి, బాబయ్య పాల్గొన్నారు.

13న ‘పీఎం సూరజ్’పై సమావేశం

కర్నూలు(అర్బన్): ఈ నెల 13న సాయంత్రం 4 గంటలకు స్థానిక నగర పాలక సంస్థ సమావేశ భవనంలో ‘పీఎం సూరజ్ ’పై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా నోడల్ అధికారి ఎస్ శ్రీనివాసకుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలోని 525 జిల్లాల్లోని అధికారులు, లబ్ధిదారులతో వర్చువల్‌గా సమావేశం కానున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలపై ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. నంద్యాల జిల్లాకు బీసీ కార్పొరేషన్ ఈడీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

సి.బెళగల్: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు తరలిరావడంతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. పాఠశాలలో ఉదయం జరిగిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు 1,012 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 73 మంది గైర్హాజరయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ బలరాముడు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశానికి 524 మందికి విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 49 మంది గైర్హాజరయ్యారన్నారు. చిన్నటేకూర్ గురుకుల పాఠశాల అధ్యాపకుడు రౌత్‌మోహన్, సి.బెళగల్ ఎంఈఓ ఆదామ్‌బాషా పరీక్షల పరిశీలకులుగా వ్యవహరించారు. ఎస్ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

అతివలు అన్ని రంగాల్లో రాణించాలి





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు, ఆటో డ్రైవర్ రంగమ్మకు నారీ శక్తి పురస్కారం అందజేస్తున్న అతిథులు

కర్నూలు కల్చరల్: అతివలు అన్ని రంగాల్లో రాణించాలని విశ్రాంత వైద్యులు కుళ్లాయప్ప, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. ఆదివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో రాయల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలకు అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వారికి ఇష్టమైన రంగాల్లో రాణించేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహిస్తుండటంతో వారు ఉన్నతంగా ఎదుగుతున్నారని చెప్పారు. అనంతరం వివిధ రంగాలో ఉన్నతంగా రాణిస్తున్న డాక్టర్ స్మిత రాయల్, చింతల పల్లి విజయలక్ష్మి, సుమంగళి, శ్రీదేవి, శైలజ, మంజుల, ఆర్. శ్రీదేవి, ఆళ్ల వరలక్ష్మి, సునీతలను సన్మానించారు.

ఆటో డ్రైవర్ రంగమ్మకు నారీ శక్తి పురస్కారం

సాయంత్రం కళా సౌరభ శ్రీ నటరాజ నృత్య కళా మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కేవీ సుబ్బారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు నారీ శక్తి పురస్కారాన్ని అందజేశారు. డోన్ ఆటో డ్రైవర్ రంగమ్మకు నారీ శక్తి పురస్కారంతో సత్కరించారు. నృత్య జ్యోతి కళా మందిరం నిర్వాహకులు కరీముల్లా, డీఎస్పీ మహబుబ్ బాషా, సునీత తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం

- విష్ణు రౌడీయిజం చేయాలని చూస్తే సహించం
- అభివృద్ధిని అడ్డుకునే వారికి గుణపాఠం చెప్పాలి
- కోడుమూరులో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం
- కార్యకర్తల సమావేశంలో కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్



మాట్లాడుతున్న కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

కర్నూలు సిటీ: కోడుమూరు నియోజకవర్గంలో ఏ ఒక్క కార్యకర్తకు కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటామని, ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా చూస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని పసుపులలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. కూడా చైర్మన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో విష్ణు వర్ధన్ రెడ్డి రౌడీయిజం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ఎవరినైనా భయపెట్టడం, రౌడీయిజం చేయడం, అభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదన్నారు. సొంత గ్రామాన్ని పట్టించుకోని నాయకులు, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని వారు నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తామంటే ఎలా నమ్మాలి? అని ప్రశ్నించారు. కోడుమూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ గడ్డ అని, రాబోయే ఎన్నికల్లో మూడోసారి పార్టీ అభ్యర్థిని గెలిపించి హ్యాట్రిక్ సాధించి, జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిందని ఇన్‌చార్జ్ డా.ఆదిమూలపు సతీష్ అన్నారు. వైఎస్సార్‌సీపీ మినహా మిగిలిన పార్టీలన్నీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాయన్నారు. ప్రతి కార్యకర్తకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని, అర్ధరాత్రి అయినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. పార్టీ కోసం కార్యకర్తలందరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మహబూబ్ బాషా, జెడ్పీటీసీలు ప్రసన్నకుమార్, మౌలాలి, వైస్ ఎంపీపీ నెహిమియా, మాజీ వైస్ ఎంపీపీ డి.వాసు, ఎంపీటీసీ కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, వెంకటరాముడు, ఎల్లమ్మ ఆలయ ట్రస్టు చైర్మెన్ మహేశ్వర రెడ్డి, పి.రుద్రవరం సర్పంచ్ వెంకటేశ్వర్లు, రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో డాక్టర్ ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు

కర్నూలు సిటీ: గూడూరు మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఆదివారం కర్నూలు నగరంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెంచికలపాడు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పింజరి బజారి, గోరంట్ల, మాదన్న, సుంకన్నలతో పాటు 100 మంది కార్యకర్తలకు పార్టీ కోడుమూరు నియోజవర్గ ఇన్‌చార్జ్ డా.ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని, అందుకే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వలన మేలు జరిగి ఉంటేనే మద్దతూ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధైర్యంగా అడుగుతున్నారన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి గోదా గోకులం బ్రహ్మోత్సవాలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి

కర్నూలు కల్చరల్: కర్నూలు నగర శివారులోని శ్రీగోదా రంగనాయకి సమేత రంగనాథస్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు శ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి తెలిపారు. ఆదివారం గోదా గోకులంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దైవిక శక్తి ఉత్పాదనకు కేంద్రాలు దేవాలయాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, సనాతన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కేంద్రాలుగా ఉన్న దేవాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు 13న శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి హాజరవుతారని చెప్పారు. ప్రతి రోజూ ఉదయం 6.30 నుంచి 12.30 గంటల వరకు , సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు పూజాది కార్యక్రమాలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రవచనాలు, హోమాలు జరుగుతాయన్నారు. గోదాగోకులం వ్యవస్థాపకులు మారం నాగరాజు గుప్త మాట్లాడుతూ 12న శ్రీ విశ్వక్సేరాధన, 13న శేషవాహన సేవ, కల్పవృక్ష వాహన సేవ, 14న సూర్యప్రభ వాహన సేవ, చంద్రప్రభ వాహన సేవ, 15న ఉదయం 10.30 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం, గరుడవాహన సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16న గజవాహన సేవ, హంసవాహన సేవ, 17న సింహవాహన సేవ, అశ్వవాహన సేవ , తిరుమంగై ఆళ్వార్ దోపిడి ఉత్సవం, 1008 జంటలకు దైవ ప్రసాదంగా తాంబూల ప్రధాన ఉత్సవ వేడుక ఉంటుందన్నారు. 18న 108 రజత కలశాలచే తిరుమంజనం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 14వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి అనుగ్రహభాషణం ఉంటుందని చెప్పారు. భక్తులు అందరూ ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామి, గోదాగోకులం మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, కమిటీ సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, పి.బాలసుధాకర్, ఇల్లూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు





సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, పాదుపు మహిళలు, సమావేశానికి హాజరైన మహిళలు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- మండలంలో 4,160 మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి

కల్లూరు: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్లూరు మండల పరిషత్ ఆవరణలో వైఎస్సార్ చేయూత నాలుగవ విడత మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏపీఎం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని, ఎంపీపీ బోయ శారద ముఖ్య అతిథులుగా హాజరై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సులోపు ఉన్న మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం మెగా చెక్కును అందించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. యన మాట్లాడుతూ చేయూత నాలుగవ విడత కింద మండలంలో 4,160 మంది మహిళలకు రూ.7.80కోట్లు ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. అందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్పొరేటర్ నారాయణరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద ఈశ్వరయ్య, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఓర్వకల్లు: రాష్ట్రంలో మహిళల భవిష్యత్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొండంత ఆర్థిక భరోసాను కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పొదుపు భవన్ ప్రాంగణంలో 4వ విడత చేయూత పథకం కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసానితో పాటు, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, మండల ఉపాధ్యక్షులు పద్మనాభరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లలో మండలంలో 4,033 మంది లబ్ధిదారులకు రూ.28.03 కోట్లు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గంలో నాలు మండలాలకు కలిపి రూ.94.20 కోట్లు విడుదల చేశారని తెలిపారు. అనంతరం వైఎస్సార్ చేయూత పథకం మెగా చెక్కును మహిళలకు అందజేసి, జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచు నాగేశ్వరమ్మ, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎం వెంకటరామిరెడ్డి, లోట బాషా, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కల్లూరు: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్ష్మీపురం నుంచి దొడ్డిపాడు గ్రామానికి రూ.కోటితో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ, అలాగే రూ. 61లక్షలతో జగనన్న కాలనీ, గ్రామంలో నూతనంగా నిర్మించిన రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ల ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని, ఎంపీపీ బోయ శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పెద్దటేకూరు ఎంపీటీసీ మునిస్వామి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, కార్పొరేటర్ నారాయణరెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, ఫక్రుద్దీన్, మన్సూర్ అలీ, హనుమంతురెడ్డి పాల్గొన్నారు.

కోలుకోలేక బాలుడి మృతి

కల్లూరు: మండలంలోని దొడ్డిపాడు గ్రామానికి చెందిన పింజరి మహమ్మద్ రఫీపై ఈ నెల 5న హత్యాయత్నం జరిగింది. మూడు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన ఖలీల్ బాషాతో పొలం దగ్గర గొడవపడ్డారు. పెద్దలు పంచాయితీ చేసి ఖలీల్ బాషాను కొన్ని రోజులపా భార్య గ్రామంలో ఉండాలని చెప్పారు. ఆ విషయాన్ని మనస్సులో పెట్టుకున్న ఖలీల్ బాషా ఈ నెల 5న స్కూల్ దగ్గర వాకింగ్ చేస్తున్న మహమ్మద్ రఫీపై కత్తితో దాడి చేశాడు. గాయపడిన రఫీ (17)ని కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. ఉలిందకొండ పోలీసులు హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజ శ్రీ నంద్యాల స్పెషల్ మెజిస్ట్రేటు వారి కోర్టులో
C.C.No. 541/2017

యన్.బాలచంద్రారెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి, వయసు 48 సంIIలు, R/o ఇంటి నెంబరు 26/603–ఎ3–2, వి.సి.కాలని, నంద్యాల టౌను మరియు జిల్లా -Vs- .. కంప్లైయినెంటు

1. M/s లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్, బైపాస్ రోడ్, నంద్యాల Rep by Its మేనేజింగ్ పార్ట్నర్, సి.ఎస్.ఆనంద్, ఫ్లాట్ నెం. 301, దేవి రెసిడెన్సి, బాలాజి కాంప్లెక్స్, నంద్యాల. .. ముద్దాయిలు
2. సి.ఎస్.ఆనంద్ తండ్రి సి.సి.నరసింహమూర్తి, వయసు 42 సంIIలు, డాక్టర్ ఫ్లాట్ నెం. 301, దేవి రెసిడెన్సి, బాలాజీ కాంప్లెక్స్ నంద్యాల.
3. తిరివీధి అనిల్ కుమార్ తండ్రి టి.వి.శేషఫణి, వయస్సు 42 సంIIలు R/o ఇ.నెం. 4–124–1, న్యూ పోస్టల్ కాలని, కర్నూలు సిటి.

మూడవ ముద్దాయికి కేసు సమను ప్రకటన

పై కేసులో మూడవ ముద్దాయి అయిన తిరివీధి అనిల్‌కుమార్ సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు జారీచేసి పై నెంబరు దావాను 22-3-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై కేసులో మూడవ ముద్దాయి అయిన మీరు 22-3-2024వ తేదీన పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరు అయి మీకేమైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానము చేయుదురని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 22-03-2024

బి.జె.పి.యస్.రెడ్డి, బి.వెంకటరెడ్డి, అడ్వకేట్లు, నంద్యాల